## వెనకడుగు

ఇసుక వేసినా రాలనంత జనం. సూదిపడినా వినపడేటంత మౌనం.

ఒక ఉపన్యాసకుడు ప్రజలసమస్యలు, వారు పడుతోన్న కష్టాలు, అందుకుకారణాలు, నివారణ మార్గాలు సూటిగా వివరించుతోన్నాడు.

అయితే...బురఖా కాంగ్రెస్‌వాదులు అని పదే పదే వాడుతున్నాడు.

వినీ వినీ – అక్కడి సామాన్యులకు ఓ అనుమానంతోచింది. అందులో ఒకడు గభీమని లేచాడు.

"అయ్యా! మీరు ప్రతిసారీ 'బురఖా కాంగ్రెస్ వాది' అంటున్నారే! అర్థం– ?"

"నిజమైనకాంగ్రెస్‌వాది కాడని, కాంగ్రెస్ ముసుగు వేసుకొన్నాడని– "

"ఓహో! అలాగా? మీరింకో అడుగు వెనకున్నారన్నమాట. ఈ రోజుల్లో కాంగ్రెస్ అంటేనే బురఖా అని మా అర్థం. మా అనుభవం–కానివ్వండి– "

—:o:—